# పాలిటీ - రాష్ట్రపతి

**1.** 'ది టర్బులెంట్ ఇయర్స్' పుస్తక రచయిత?

1) ప్రణబ్ ముఖర్జీ
2) అబ్దుల్ కలామ్
3) హమీద్ అన్సారీ
4) మన్మోహన్‌సింగ్

**2.** 'సిటిజన్ అండ్ సొసైటీ' పుస్తక రచయిత ఎవరు?

1) ప్రణబ్ ముఖర్జీ
2) అబ్దుల్ కలామ్
3) హమీద్ అన్సారీ
4) మన్మోహన్ సింగ్

**3.** 'పాథ్‌వేస్ టు గ్రేట్‌నెస్' పుస్తకం రచించింది ఎవరు?

1) ప్రణబ్ ముఖర్జీ
2) అబ్దుల్ కలామ్
3) హమీద్ అన్సారీ
4) మన్మోహన్ సింగ్

**4.** జతపరచండి.

| ప్రకరణలు | వివరణ |
|---|---|
| A) ప్రకరణ 54 | I) రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనేవారు |
| B) ప్రకరణ 55 | II) రాష్ట్రపతి ఎన్నిక విధానం |
| C) ప్రకరణ 56 | III) రాష్ట్రపతి పదవీ కాలపరిమితి |
| D) ప్రకరణ 58 | IV) రాష్ట్రపతి ఎన్నికకు అర్హతలు |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-III, D-IV
4) A-II, B-I, C-IV, D-III

**5.** రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ఎన్నికల గణంలో (ఎలక్టోరల్ కాలేజీ) సభ్యులు?

ఎ) రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు
బి) లోక్‌సభకు ఎన్నికైన సభ్యులు
సి) రాష్ట్రాల్లోని విధానసభలకు ఎన్నికైన సభ్యులు
డి) ఢిల్లీ, పుదుచ్చేరి విధానసభలకు ఎన్నికైన సభ్యులు

1) ఎ, బి, సి
2) ఎ, సి, డి
3) బి, సి, డి
4) ఎ, బి, సి, డి

**6.** కిందివారిలో రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు లేనివారు?

ఎ) రాజ్యసభకు రాష్ట్రపతి నియమించే 12 మంది సభ్యులు
బి) లోక్‌సభకు రాష్ట్రపతి నియమించే ఇద్దరు ఆంగ్లో ఇండియన్ సభ్యులు
సి) విధానసభలకు గవర్నర్లు నియమించే ఆంగ్లో ఇండియన్ సభ్యులు
డి) రాష్ట్రాల్లో విధానపరిషత్‌ల సభ్యులు (విధాన పరిషత్ ఉంటే)
ఇ) ఢిల్లీ, పుదుచ్చేరి విధానసభలకు ఎన్నికైన సభ్యులు

1) ఎ, బి, సి, డి
2) ఎ, బి, సి, డి, ఇ
3) ఎ, సి, డి
4) బి, సి, డి

**7.** కిందివాటిలో బ్రిటన్ నుంచి గ్రహించిన అంశాలేవి?

ఎ) సమన్యాయ పాలన

బి) పార్లమెంట్ నిర్మాణం

సి) దేశాధిపతి నామమాత్ర అధికారిగా వ్యవహరించడం

డి) దేశాధిపతి పేరుమీద దేశపరిపాలన నిర్వహించడం

1) ఎ, సి, డి 2) బి, సి, డి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**8.** కిందివాటిలో అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించిన అంశాలేవి?

ఎ) మహాభియోగ తీర్మానం

బి) ఉపరాష్ట్రపతి పదవి

సి) దేశాధిపతి పేరుమీద దేశపరిపాలన నిర్వహించడం

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) సి మాత్రమే 4) ఎ, బి, సి

**9.** నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి, రాష్ట్రపతి ఎన్నిక అంశాలను ఏ దేశం నుంచి గ్రహించారు?

1) ఐరిష్ 2) జపాన్ 3) కెనడా 4) నార్వే

**10.** ఒక వ్యక్తి రాష్ట్రపతిగా ఎన్నిసార్లు పోటీచేయొచ్చు?

1) ఒక్కసారి 2) రెండుసార్లు 3) మూడుసార్లు 4) ఎన్నిసార్లయినా

**11.** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను ఎవరు నిర్వహిస్తారు?

1) ప్రధానమంత్రి 2) ఉపరాష్ట్రపతి

3) లోక్‌సభ స్పీకర్ 4) కేంద్ర ఎన్నికల సంఘం

**12.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా దిల్లీ, పుదుచ్చేరి శాసనసభ సభ్యులకు రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు?

1) 70వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 2) 71వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992

3) 75వ రాజ్యాంగ సవరణ చట్టం, 1993 4) 68వ రాజ్యాంగ సవరణ చట్టం, 1991

**13.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) రాష్ట్రపతి ఎన్నికకు విప్ వర్తిస్తుంది.

బి) రాష్ట్రపతి ఎన్నికకు విప్ వర్తించదు.

సి) రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో పేర్కొన్న అనర్హత నిబంధనలు రాష్ట్రపతి ఎన్నికకు వర్తిస్తాయి.

1) ఎ, సి 2) బి, సి 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

**14.** ఒక వ్యక్తి రాష్ట్రపతిగా ఎన్నికవడానికి ఏయే అర్హతలు ఉండాలి?

ఎ) అతడు భారతదేశ పౌరుడై ఉండాలి

బి) 35 సంవత్సరాల వయసు నిండి ఉండాలి

సి) గరిష్ఠ వయసు 70 సంవత్సరాలు మించకుండా ఉండాలి

డి) లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికవడానికి తగిన అర్హతలు ఉండాలి

ఇ) ఆదాయాన్నిచ్చే ఉద్యోగం చేస్తూ ఉండకూడదు

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, డి, ఇ 4) ఎ, బి, సి, డి

**15.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలంటే వారి పదవులకు రాజీనామా చేయాలి.

బి) ప్రభుత్వ ఉద్యోగి రాష్ట్రపతి పదవికి పోటీ చేయాలంటే తన పదవికి రాజీనామా చేయాలి.

సి) రాష్ట్రపతిగా పోటీ చేయడానికి కనీస విద్యార్హతను రాజ్యాంగం పేర్కొనలేదు.

1) ఎ మాత్రమే  2) బి, సి మాత్రమే

3) సి మాత్రమే  4) ఎ, బి, సి

**16.** రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన వివాదాలను ఎవరు పరిష్కరిస్తారు?

1) కేంద్ర ఎన్నికల సంఘం  2) సుప్రీంకోర్టు

3) పార్లమెంట్  4) లోక్‌సభ సెక్రటరీ జనరల్

**17.** రాష్ట్రపతి రాజీనామా సమర్పించాలనుకునే సమయానికి ఉపరాష్ట్రపతి పదవి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి రెండూ ఖాళీగా ఉంటే....?

1) రాష్ట్రపతి తన రాజీనామాను ఉపసంహరించుకోవాలి.

2) ప్రధానమంత్రి సలహా తీసుకోవాలి.

3) లోక్‌సభ స్పీకరుకు రాజీనామాను సమర్పించాలి.

4) సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తికి రాజీనామాను సమర్పించాలి.

**18.** భారత రాష్ట్రపతికి సంబంధించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) రాష్ట్రపతి పరోక్షంగా ఎన్నికవుతారు.

బి) రాష్ట్రపతి రాతపూర్వకంగా ఉపరాష్ట్రపతికి రాజీనామా సమర్పించవచ్చు.

సి) రాష్ట్రపతి తన వారసుడు పదవీ బాధ్యతలు స్వీకరించేంత వరకు పదవీ కాలం ముగిసినా పదవిలో కొనసాగుతారు.

డి) భారత రాష్ట్రపతి పార్లమెంట్‌లో భాగం.

ఇ) దేశానికి ప్రథమ పౌరుడు రాష్ట్రపతి.

1) ఎ, బి, సి మాత్రమే  2) ఎ, సి, డి, ఇ మాత్రమే

3) బి, సి, డి మాత్రమే  4) ఎ, బి, సి, డి, ఇ

**19.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) రాష్ట్రపతి జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది.

బి) రాష్ట్రపతి జీతభత్యాలను భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.

సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతితో ప్రమాణస్వీకారం చేయిస్తారు.

డి) ఎన్నికల గణంలో ఖాళీలుంటే రాష్ట్రపతి ఎన్నికను నిర్వహించకూడదు.

ఇ) రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రపతి/ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన శాసనాలను పార్లమెంట్ రూపొందించవచ్చు.

1) ఎ, బి, సి, డి  2) ఎ, బి, సి, డి, ఇ  3) ఎ, బి, సి, ఇ  4) బి, సి, డి, ఇ

**20.** ఏ అధికరణం ప్రకారం ప్రస్తుత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పదవీకాలం ముగియకముందే నూతన రాష్ట్రపతి ఎన్నిక జరగాలి?

1) 62(1)  2) 62(2)  3) 71(1)  4) 71(2)

**21.** 'మరణం లేదా రాజీనామా చేయడం లేదా తొలగింపు లేదా మరే ఇతర కారణాల వల్ల రాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు ఆ రోజు నుంచి 6 నెలల్లోపు నూతన రాష్ట్రపతిని ఎన్నుకోవాలి' – దీనికి సంబంధించిన రాజ్యాంగ ప్రకరణ?

1) 62(1) 2) 62(2) 3) 71(1) 4) 71(2)

**22.** తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసి, ఉపరాష్ట్రపతి అయిన వ్యక్తి?

1) బి.డి. జెట్టి 2) భైరాన్‌సింగ్ షెకావత్

3) మహ్మద్ హిదయతుల్లా 4) వి.వి. గిరి.

**23.** ప్రస్తుత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ రచించిన గ్రంథాలు?

ఎ) చాలెంజస్ బిఫోర్ ద నేషన్ – 1992

బి) సెలెక్టెడ్ స్పీచెస్ ఆఫ్ ది ప్రెసిడెంట్

సి) వింగ్స్ ఆఫ్ ఫైర్

డి) మై ప్రెసిడెన్షియల్ ఇయర్స్

1) ఎ, బి 2) ఎ, బి, డి 3) ఎ, బి, సి, డి 4) బి, సి, డి

**24.** రాష్ట్రపతిగా పోటీ చేసే అభ్యర్థిని సమర్థించాల్సిన వారి సంఖ్య?

1) 25 మంది ఓటర్లు 2) ఇద్దరు మంత్రులు 3) 10 మంది ఓటర్లు 4) ఏదీకాదు

**25.** ప్రణబ్ ముఖర్జీ ఎన్నో భారత రాష్ట్రపతి?

1) 13 2) 14 3) 15 4) 16

**26.** అతి తక్కువకాలం పదవిలో ఉన్న రాష్ట్రపతి?

1) సర్వేపల్లి రాధాకృష్ణన్ 2) ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్

3) జాకీర్ హుస్సేన్ 4) నీలం సంజీవరెడ్డి

**27.** రాష్ట్రపతి భవన్‌లో ఏ జంతువుకు సంబంధించిన చిత్రాలు ఎక్కువగా కనిపిస్తాయి?

1) సింహం 2) పులి 3) జింక 4) గుర్రం

**28.** రాజ్యాంగపరంగా రాష్ట్రపతి ఎలాంటివారు?

1) నామమాత్రుడు 2) మొత్తం అధికారం ఆయనదే

3) ప్రత్యక్ష ఎంపిక ద్వారా ఎన్నికవుతారు 4) ఏదీకాదు

**29.** భారత రాష్ట్రపతి పదవికి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించేవారు?

1) ఎవరైనా అయిదుగురు భారతీయ పౌరులు

2) ఎవరైనా అయిదుగురు పార్లమెంట్ సభ్యులు

3) ఎవరైనా ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు పదిమంది

4) ఎవరూకాదు

**30.** ఏక మార్పిడి ఓటింగ్ విధానం ప్రకారం ప్రతి ఓటరు ....

1) కేవలం ఒకే ఒక ప్రాధాన్యతను సూచించవచ్చు

2) నింపాల్సిన స్థానాల కంటే ఒక ప్రాధాన్యతను తక్కువగా సూచించవచ్చు

3) పోటీలో ఎంతమంది అభ్యర్థులుంటే అన్ని ప్రాధాన్యతలను సూచించవచ్చు

4) నింపాల్సిన స్థానాల కంటే ఒక ప్రాధాన్యతను ఎక్కువగా చూపవచ్చు

**31.** భారత రాష్ట్రపతి గురించి 'రాజ్యాంగం ఒక యథార్థ కార్యనిర్వాహకుడిని లేదా కేవలం ఒక నామమాత్రపు పెద్దను ఏర్పాటు చేయాలనుకోవడం లేదు. కానీ పాలన లేదా రాజ్యాంగం చేయని ఒక మహానామమాత్రపు పెద్దను ఏర్పాటు చేయాలని ఆశిస్తోంది' అని చెప్పిన వ్యక్తి?

1) డా. బి.ఆర్. అంబేద్కర్ 2) డా. రాజేంద్రప్రసాద్

3) డా. కె.ఎం. మున్షీ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**32.** కింది అంశాలను జతపరచండి.

| గ్రంథాలు | రచయితలు |
|---|---|
| A) మై ప్రెసిడెన్షియల్ ఇయర్స్ | I) ఎస్. రాధాకృష్ణన్ |
| B) ది హిందూ వ్యూ ఆఫ్ లైఫ్ | II) వి.వి. గిరి |
| C) వాయిస్ ఆఫ్ కన్‌సైన్స్ | III) నీలం సంజీవరెడ్డి |
| D) విత్‌అవుట్ ఫియర్ ఆర్ ఫేవర్ | IV) ఆర్. వెంకట్రామన్ |

1) A-II, B-I, C-IV, D-III 2) A-IV, B-III, C-II, D-I

3) A-II, B-III, C-IV, D-I 4) A-IV, B-I, C-II, D-III

**33.** ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఎందుకంటే...

1) వారు రాష్ట్ర ముఖ్యమంత్రులు కాబట్టి

2) వారు ఆయా రాష్ట్రాల విధానసభల్లో సభ్యులు కాబట్టి

3) వారు తమ లోక్‌సభ స్థానాలకు ఇంకా రాజీనామా చేయలేదు కాబట్టి

4) ఏదీకాదు

**34.** 'ద ప్రెసిడెన్షియల్ రిట్రీట్స్ ఆఫ్ ఇండియా' అనేది ఎవరి ప్రసంగాల సంకలన గ్రంథం?

1) ప్రణబ్ ముఖర్జీ 2) నరేంద్ర మోదీ

3) హమీద్ అన్సారీ 4) అటల్ బిహారీ వాజ్‌పేయీ

**35.** రాష్ట్రపతి సర్వసైన్యాధ్యక్షుడిగా వ్యవహరించడం అనే అంశాన్ని ఏ దేశం నుంచి గ్రహించారు?

1) అమెరికా 2) ఐర్లాండ్ 3) ఇంగ్లండ్ 4) కెనడా

**36.** ఓటు బదలాయింపు గురించి మొదటిసారిగా ప్రస్తావించినవారు?

1) ఆండ్రే 2) థామస్ హేర్

3) డా. బి.ఆర్. అంబేద్కర్ 4) హెచ్.వి. కామత్

**37.** భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టాన్ని రూపొందించిన సంవత్సరం?

1) 1952 2) 1962 3) 1953 4) 1954

**38.** ఓటు బదలాయింపు పద్ధతిని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినవారు?

1) అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ

2) సర్దార్ వల్లభాయ్ పటేల్, హెచ్.వి. కామత్

3) సర్దార్ వల్లభాయ్ పటేల్, కె.టి. షా

4) కె.టి. షా, హెచ్.వి. కామత్

**39.** రాష్ట్రపతి ఎన్నికను ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపాదించినవారు?

1) హెచ్.వి. కామత్ 2) కె.టి. షా 3) కె.ఎం. మున్షీ 4) ఎవరూ కాదు

**40.** 1969లో రాష్ట్రపతి ఎన్నికల్లో రెండో ప్రాధాన్యతా ఓట్ల ద్వారా గెలిచిన వ్యక్తి?

1) నీలం సంజీవరెడ్డి 2) వి.వి. గిరి

3) జ్ఞానీ జైల్‌సింగ్ 4) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

## జవాబులు

1-1; 2-3; 3-2; 4-1; 5-4; 6-1; 7-4; 8-4; 9-1; 10-4; 11-4; 12-1; 13-4; 14-3; 15-2; 16-2; 17-4; 18-4; 19-3; 20-1; 21-2; 22-3; 23-1; 24-4; 25-1; 26-3; 27-2; 28-1; 29-4; 30-3; 31-4; 32-4; 33-3; 34-1; 35-1; 36-2; 37-1; 38-1; 39-2; 40-2

**రచయిత: షేక్ పీర్ సాహెబ్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net